


## హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్

### బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు

మధిరటౌన్, అక్టోబర్ 31: కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నదని మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీచైర్మన్ లింగాల కమలరాజు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నానికి పాల్పడం దుర్మార్గమైన చర్య అని అభివర్ణించారు. గతంలో ముఖ్యమంత్రి సీటు కోసం 400 మందిని పొట్టన పెట్టుకొన్న చరిత్ర కాంగ్రెస్‌కు ఉన్నదన్నారు. నేడు తెలంగాణ తలసరి ఆదాయంలో విద్యుత్ అభివృద్ధిలో భారతదేశానికి తలమానికంగా ఉన్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని అన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు రంగిశెట్టి కోటేశ్వరరావు, పల్లపోతుల వెంకటేశ్వరరావు, శీలం వెంకటరెడ్డి, అరిగె శ్రీనివాసరావు, కరివేద సుధాకర్‌రావు, వై.వీ.అప్పారావు, ఇక్బాల్, చిత్తారు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

### పలు పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

బోనకల్లు, అక్టోబర్31: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మధిర నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. గిరిజన కాలనీకి చెందిన 10 కుటుంబల వారు బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు బానోత్ కొండ, గుగులోతు శ్రీను, షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో లింగాల కమల్‌రాజు

# మదన్‌లాల్ విస్తృత పర్యటన





గ్రామస్తుల సమస్యలు అడిగితెలుసుకుంటున్న మదన్‌లాల్, అభివాదం చేస్తున్న మదన్‌లాల్, ప్రజాప్రతినిధులు, నాయకులు

కారేపల్లి,అక్టోబర్ 31 : వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ మంగళవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. పేరుపల్లి గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నాయకుడు రషీద్‌ఖాన్, గుంపెళ్లగూడెంలో ఎర్రబెల్లి శ్రీను, పొదెం నారాయణ ఇండ్లకు వెళ్లి పరామర్శించారు. గ్రామానికి చేరుకున్న మదన్‌లాల్‌కు సర్పంచ్ గుగులోత్ రాములు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు వాంకుడోత్ జగన్, రావూరి శ్రీనివాసరావు, పెద్దబోయిన ఉమాశంకర్, దుగ్గినేని శ్రీనివాసరావు, తోటకూరి పిచ్చయ్య, హన్మకొండ రమేశ్, ఉన్నం వీరేందర్, గౌసుద్దీన్, బానోత్ కుమార్, మురళి, రాము, రోషయ్య తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరికలు

కారేపల్లి, అక్టోబర్ 31 : వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ సమక్షంలో మంగళవారం రాత్రి వివిధ పార్టీలకు చెందిన కుటుంబాలు, యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. భాగ్యనగర్‌తండా, ఉసిరికాయలపల్లి గ్రామాల్లో మదన్‌లాల్ పర్యటించి పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గురువారం నుంచి తాను ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బూత్‌లెవల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### చలమయ్యకు నివాళి

వైరా టౌన్, అక్టోబర్ 31 : ఏన్కూరు మండలం బురదరాఘవాపురంలో చెరుకుమళ్ల చలమయ్య మృతి చెందాడు. బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ చలమయ్య మృతదేహం వద్ద మంగళవారం నివాళి అర్పించారు. ఆయన వెంట మండల నాయకులు పలువురు ఉన్నారు.

# గ్రామాల్లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం









కారేపల్లి : నాయకులకు స్వాగతం పలుకుతున్న మహిళ, ప్రచారం నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు,నాయకులు, కొణిజర్ల : గుబ్బగుర్తిలోబీఆర్ఎస్ నాయకుల ప్రచారం

కారేపల్లి,అక్టోబర్ 31 : నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ మండల బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. రంగురాళ్లబోడు, మూడుతండా, స్టేషన్ చీమలపాడులలో నాయకులు ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి మదన్‌లాల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వాంకుడోత్ జగన్, పెద్దబోయిన ఉమాశంకర్, హన్మకొండ రమేశ్, ఉన్నం వీరేందర్, అడ్డగోడ ఐలయ్య, అడప పుల్లారావు, సుడిగాలి బిక్షం, మాలోత్ కిశోర్, బానోత్ కుమార్, బానోత్ సక్రాం, శంకర్, హనీఫ్, రోషయ్య, సీతారాములు, సత్యనారాయణ, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల, అక్టోబర్31: వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ పలుగ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గుబ్బగుర్తిలో పోట్ల శ్రీనివాసరావు, మీర్జా రోశన్‌రెడ్డి, తాటి శ్రీనివాసరావు, సత్యనారాయణ, ముస్తఫా, వేలాద్రి, పుల్లయ్య, ప్రసాద్, రోషన్, నర్సారావు, సతీశ్, సైదులు, ఉపేంద్ర, కృష్ణారావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వైరాటౌన్, అక్టోబర్31 : రాష్ట్రంలో అభివృద్ధి చేసేది బీఆర్ఎస్ అని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని వైరాలో 8,9,6 వార్డుల్లో బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించాయి. కార్యక్రమంలో నాయకులు ముళ్లపాటి సీతారాములు, పసుపులేటి మోహన్‌రావు, కట్టా కృష్ణార్జున్‌రావు, వనమా విశ్వేశ్వరరావు, మురళీకృష్ణ, మద్దెల రవి, బాణాల వెంకటేశ్వర్లు, దుర్గాప్రసాద్, వెంకటేశ్వరరావు, రామారావు, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.



ఎర్రుపాలెం : రింగ్‌సెంటర్‌లో నాయకుల ప్రచారం

ఎర్రుపాలెం, అక్టోబర్31: బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజును అఖండ మెజార్టీతో గెలిపించాలని మధిర ఏఎంసీ మాజీచైర్మన్ చావా రామకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు కోరారు. మంగళవారం ఎర్రుపాలెంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు చావా రామకృష్ణ, పంబి సాంబశివరావు, దేవరకొండ శిరీష, శీలం కవిత, మొగిలి అప్పారావు, యాకోబు, చిరంజీవి, సురేష్, బాలరాజు, బాలాజీ, నాగరాజు, మాణిక్యరావు, ప్రభాకర్, వెంకయ్య, చిన్నవెంకయ్య, శ్రీను, దానయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బోనకల్లు, అక్టోబర్ 31: బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపు కోరుతూ మండల బీఆర్ఎస్ నాయకులు మంగళవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బంధం శ్రీనివాసరావు, మోదుగుల నాగేశ్వరరావు, తమ్మారపు బ్రహ్మయ్య, గరిపాకుల రామకృష్ణ, పిల్లం వెంకటేశ్వర్లు, బోడేపూడి నరసింహారావు, కిరణ్, రామారావు, గద్దల దావీదు, మీడిడాల సతీశ్, సాంబత్తిని కృష్ణార్జునరావు, లింగయ్య, కిరణ్, భాస్కర్, వెంకటేశ్వర్లు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



బోనకల్లు : చిరునోములులో ప్రచారం

చింతకాని, అక్టోబర్ 31 : నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ గెలుపు కొరకు మండలంలో పలు గ్రామాల్లో మంగళవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మండల, గ్రామ శాఖ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.









వైరాటౌన్ : రింగు రోడ్డు సెంటర్‌లో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం, 8వ వార్డులో ప్రచారం., వైరా రూరల్ : ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు, చింతకానిలో...

## బీఆర్ఎస్ గెలుపే రాష్ట్రానికి శ్రీరామరక్ష

### జడ్పీచైర్మన్ లింగాల కమల్ రాజ్



లచ్చగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న లింగాల కమల్‌రాజ్

చింతకాని, అక్టోబర్ 31 : బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుతోనే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే తనకు ఓటేయాలని జడ్పీ చైర్మన్, నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ అన్నారు. ప్రొద్దుటూరు, లచ్చగూడెం తదితర గ్రామాల్లో మంగళవారం ఆయన ప్రచారం నిర్వహించారు. తొలుత ప్రొద్దుటూరులో ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం లచ్చగూడెం గ్రామంలో దాసాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు పెంట్యాల పుల్లయ్య, గురజాల హనుమంతరావు, మంకెన రమేశ్, తుడుం రాజేశ్, గురజాల ఝాన్సీ, తాతా ప్రసాద్, పెంట్యాల భారతమ్మ, సైదేశ్వరరావు, పాపినేని రంగారావు, తుడుం కృష్ణ, రవికుమార్, గురజాల కృష్ణ, మేకపోతుల సైదేశ్వరరావు, తుళ్లూరి అచ్చయ్య, గుర్రం రమేశ్, రామారావు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి హేయం

కారేపల్లి, అక్టోబర్ 31 : బీఆర్ఎస్ పార్టీ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దుండగులు దాడి చేసి గాయపరచటం హేయమైన చర్య అని జడ్పీటీసీ వాంకుడోత్ జగన్ అన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ అధ్యక్షతన మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలోవైస్ నాయకులు రావూరి శ్రీనివాసరావు, హన్మకొండ రమేశ్, నర్సింగ్ శ్రీనివాసరావు, ఉన్నం వీరేందర్, బద్దూలాల్, గౌసుద్దీన్, బానోత్ కుమార్, భూక్యా చందూనాయక్, కరణ్‌సింగ్, రోషయ్య, భూక్యా రాంకిశోర్, బానోత్ కోటి, సోమందుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

చింతకాని, అక్టోబర్ 31 : ఓటు హక్కు కలిగిన ప్రతిఒక్కరూ నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వైరా సీఐ నునావత్ సాగర్ అన్నారు. చింతకాని, రామకృష్ణాపురం గ్రామాల్లో కేంద్ర బలగాలు మంగళవారం కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో శాంతి భద్రతలు నెలకొల్పడమే ధ్యేయమని, ప్రశాంత వాతావరణానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో లెఫ్టినెంట్ కమాండెంట్ రాఘవన్, ఎస్సై ఆలకుంట రాజేందర్, పారా మిలటరీ కేంద్ర బలగాలు, స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.